# కడప-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025


## మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

**దువ్వూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**



మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, దేశం బాగుంటుంది అని దువ్వూరు వైద్యాధికారి డాక్టర్ హేమలత అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇడమడక గ్రామంలోని హెల్త్ సెంటర్ నందు స్వస్థ నారీ స్వ శక్తి పరివార్ అభయాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా సాధికారితను కల్పించడమే దీని ఉద్దేశం అన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. చిన్నారులకు అవసరమైన టీకాలు అందజేయడం జరిగింది. అలాగే అంగన్వాడి కేంద్రాల ద్వారా పంపిణీ చేసే పౌష్టికాహారం గురించి వివరించారు. చిన్నపిల్లలు, కంటి, దంత వైద్య సేవలు ఈ వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, విజయ కుమారి, శాంతకుమారి, సౌజన్య పాల్గొన్నారు.

## లక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు

**రాయచోటి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



పట్టణంలోనే కొత్తపేట ఠాగూర్ వీధిలో కార్తికేయ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహం గురువారం రోజు లక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు దసరా శరన్నవరాత్రుల అంగరంగ వైభవంగా 4 వ రోజు ప్రధాన అర్చకులు సిరివరం కార్తీక స్వామి కార్తికేయ దసరా ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తుల పెద్ద సంఖ్యలో హాజరయ్యారు దర్శించుకున్న భక్తులకు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

### జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

**రాయచోటి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**

జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రధాన నీటిపారుదల, మధ్యస్థ నీటిపారుదల, చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన నీటిపారుదల శాఖ ఎస్ ఈ, ఈ ఈ లు, డిఈఈ, ఏ ఈ ఈ/ ఏ ఈలతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జి ఎన్ ఎస్ ఎస్ కాలువ, హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ, శ్రీనివాసపురం రిజర్వాయర్, అడవి పల్లి రిజర్వాయర్ పనులు, అన్నమయ్య ప్రాజెక్టు, వెలిగల్లు ప్రాజెక్టు, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పించా, జర్రికోన, బహుద, పెద్దేరు ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువకు భూసేకరణకు సంబంధించిన గ్రామం, మండలం, విస్తరణ వివరాలను తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లైనింగ్ పనులకు సంబంధిత అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లను పిలిచి పనులను మొదలుపెట్టాలని అన్నారు. 178 చిన్న తరహా ట్యాంకుల సంబంధించిన ఎస్టిమేట్లను ఇప్పటికే ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపడం జరిగిందని అధికారులు తెలియజేయగా ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన వెంటనే పనులు మొదలు పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖఎస్ ఈ వెంకటరామయ్య, ఈ ఈ లు, డిఈ లు, ఏ ఈ లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



### ఈనెల 30లోగా టపాకాయల దుకాణాల ఏర్పాటుకు

# దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్

**రాజంపేట, సెప్టెంబర్25 ప్రభాతవార్త**

ఈనెల 30లోగా దీపావళి పండుగకు టపాకాయలు విక్రయించే దుకాణదారులు దరఖాస్తు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. కొత్తగా టపాకాయలు దుకాణం ఏర్పాటు చేసుకునేవారు ఫామ్ ఎల్ ఈ 5 ద్వారా, గత ఎడాది దుకాణం ఏర్పాటుచేసిన వారు రెన్యువల్ కోసం ఆర్ఈ 1 ఫామ్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను డివిజన్ కార్యాలయాల్లో నమోదు చేసుకోవాలని కోరారు. మండల తాసిల్దార్ సూచించిన ప్రదేశంలోనే టపాకాయల విక్రయాలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఆక్వా రంగానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**బద్వేలు, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త**

భారతదేశానికి భారీ మొత్తంలో విదేశీ మారకద్రవ్యాన్ని అందిస్తున్న ఆక్వా రంగం ప్రస్తుతం సంక్షోభంలో పడిందని ఆక్వా రంగాన్ని కాపాడడంలో కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆక్వారంగానికి తూర్పు పొడుస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిమిటేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు కే జగయ్య అన్నారు. గురువారం మత్స్యకారుల సమస్యలపై స్థానిక భగత్ సింగ్ నగర్ ఆ పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి భారీ మొత్తంలో విదేశీ మారకద్రవ్యాన్ని అందిస్తున్న ఆక్వా రంగం ప్రస్తుత సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటుందని ముఖ్యంగా అమెరికా ట్రంప్ సర్కార్ ప్రతికార సుంకాల ప్రభావం వల్ల ఆక్వా రంగంపై తీవ్ర స్థాయిలో చూపిస్తుందని ఆది నుంచి పెద్ద మొత్తంలో రొయ్యలను అమెరికాకు భారతదేశం నుండి భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ నుండి రికార్డ్ స్థాయిలో ఎగుమతులు జరుగుతున్నాయని ప్రభుత్వ గణాంకాల ప్రకారం గత సంవత్సరంలో 62 వేల కోట్ల రూపాయల మేర ఎగుమతులు జరిగితే అందులో 45 శాతం వరకు కేవలం ఆక్వా రంగం నుంచి రొయ్యల వాటా ఉందని వారన్నారు మన దేశం నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల రొయ్యలు ఉత్పత్తి చేస్తే కేవలం ఆంధ్రప్రదేశ్ నుంచే సుమారు 11 లక్షల మెట్రిక్ టన్నులు ఎగుమతి అయ్యాయని ఈ రంగంపై ఆధారపడి రాష్ట్రంలో ప్రత్యక్షంగా సుమారు 15 లక్షల మంది రైతుల ఆధారపడి ఉన్నారని పరోక్షంగా మరో 25 లక్షల మంది ఆక్వా రంగం నుంచి వివిధ స్థాయిలో ఉపాధి పొందుతున్నారని ఇంతటి ప్రాధాన్యత ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆశించిన మేరకు ఆక్వా రైతులకు సహాయం అందడం లేదని వారు ఆరోపించారు ప్రకృతి వైపత్యాలు వచ్చిన వైరస్ సోకిన ఆక్వా రైతులు పెద్ద మొత్తంలో నష్టపోతు మన దేశ ఆక్వా రంగంలో నువ్వు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ఈ రంగంపై ఆధారపడి మన రాష్ట్రంలో ప్రత్యక్షంగా 15 లక్షల మంది ఉపాధి పొందగా పరోక్షంగా 20 లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని మన దేశ ఆక్వా ఎగుమతులకు ఎంతకాలం అమెరికా ప్రధాన కేంద్రంగా ఉంటుందని ఇటీవల ట్రంప్ విధించిన దిగుమతి సుంకాల దెబ్బతో ఈ రంగం తీవ్రంగా ప్రభావితం చూపుతుందని ఆక్వా ఎగుమతుల పరంగా అమెరికాపై ఎక్కువగా ఆధారపడటం ప్రత్యామ్నాయ మార్గాలపై మన ప్రభుత్వాలు ముందస్తుగా దృష్టి సారించకపోవడం అర్ధాంతరంగా విదేశీ మార్కెట్లో ఉత్పత్తుల వినియోగంపై బుద్ధిపూర్వకంగా నిరక్ష్యాన్ని ప్రదర్శించడం వంటి అనేక కారణాలతో నేడు ఏపీలో ఆకాశనంగం ఎదుర్కొంటున్న అయోమయ ఆందోళణ కరంగా పరిస్థితులకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగాను కారణం అవుతున్నాయి అన్నారు తక్షణమే ఆక్వారంగానికి నిధులు కేటాయించి చేపలు రొయ్యల వృత్తిలో ఉన్నటువంటి మత్స్యకారులకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు మత్స్యకారుల సంఘం నాయకులు చాపల సుబ్బయ్య పాండు, పోలయ్య, చెన్నయ్య, చంద్రయ్య, లక్ష్మయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఏరియా కమిటీ సభ్యులు జయరామరాజు, విజయరావు, చంద్రపాల్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### మంగంపేటలో బరైటీస్ బెనిఫిసియేషన్ ప్లాంట్

## సమగ్ర ప్రాజెక్టు నివేదికకు ఏపీఎండిసి టెండర్లు

**రాజంపేట, సెప్టెంబర్25 ప్రభాతవార్త**



బెనిఫిసియేషన్ ప్లాంట్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఉమ్మడి కడప జిల్లాలోని ఓబులవారి పల్లి మండలం మంగపేటలోని బరైటీస్ ప్రాజెక్టులో సిడిడబ్ల్యూ ఖనిజాన్ని శుద్ధి చేసేందుకు బెనిఫిసియేషన్ ప్లాంట్ ఏర్పాటుకు ఎట్టకేలకు అడుగు పడింది. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మంగంపేటలో బెనిఫిసియేషన్ ప్లాంట్ ఏర్పాటుకు డిపిఆర్ సిద్ధం చేయాలని నిర్ణయించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) రూపొందించేందుకు గురువారం టెండర్ నోటిఫికేషన్ జారీ అయింది. చాలా కాలంగా బెనిఫిసియేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ప్రాజెక్టులో ఖనిజం చివరి దశకు చేరుకున్నవేల ఇప్పుడు ప్లాంట్ ఏర్పాటు వెనుక ప్రభుత్వం ఆలోచన అంతు పట్టడం లేదు. ఎందుకంటే ఈ ఏడాది జనవరిలోనే బల్క్ సిడిడబ్ల్యూ ఖనిజాన్ని పెద్ద ఎత్తున విక్రయించేందుకు ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఐదేళ్ల కాలానికి గాను 60 లక్షల టన్నుల ఖనిజాన్ని టెండర్లలో ఏంప్రేడ సంస్థ కైవసం చేసుకుంది. ఈ సంస్థకు విక్రయించను పోను ప్రస్తుతం ఏపీఎండిసి వద్ద 20 లక్షల మేర సి డి డబ్ల్యూ ఖనిజం అందుబాటులో ఉన్నట్లు సమాచారం. రానున్న ఐదేళ్లలో పూర్తిస్థాయిలో ఖనిజం అయిపోతుందని పక్కాగా గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఐదేళ్లలో మరో 30 లేదా 40 లక్షల టన్నుల ఖనిజం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ ఖనిజాన్ని శుద్ధి చేసి విక్రయించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఏ,బి గ్రేడ్లకు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంది. అందుకే బెనిఫిసియేషన్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా సి డి డబ్ల్యూ ఖనిజాన్ని ఏ, బి గ్రేడ్లకు మార్చితే సంస్థకు కోట్ల రూపాయల ఆదాయం లభించే అవకాశం ఉంది. ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి డిపిఆర్ సిద్ధం చేసేందుకు టెండర్ ప్రక్రియకు అక్టోబర్ 14 చివరి గడువుగా ఏపీ ఎం డి సి నిర్ణయించింది. డిపిఆర్ సిద్ధం చేసిన తర్వాత గాని సంస్థ నిర్ణయం ఖరారు కాదు.

## జిల్లాలో ఉల్లి రైతులను ఆదుకోవాలి



**మైదుకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**

మైదుకూరు మండలంలోని లింగాలదిన్నె గ్రామంలో ఉల్లి పంట పండించి నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరిన రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి. రమణ, అనంతరం రైతులతో మాట్లాడుతూ ఉల్లిపంట కోసం ఎకరాకు పెట్టిన పెట్టుబడి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎకరాకు 2లక్షల వరకు పెట్టుబడి అవుతుందని పంటను కొనుగోలు చేసే వారే లేరని రైతు పంటను కొనుగోలు చేసి రైతును ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలు చేయకుండా కేవలం ఎకరాకు 20 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేస్తుందని ప్రకటించడం జరిగిందని మిగతా పెట్టుబడి రైతుకు సహాయం చేసి ఎవరు ఆదుకోవాలని అన్నారు. రైతు పొలంలో పండిన పంటను వదిలి వేసే అవకాశం కూడా లేకపోవడం పండిన పంటను కచ్చితంగా పొలంలో నుంచి వెలి వేయాలి లేకపోతే మరో పంట పెట్టే అవకాశం లేదు దీనితో రైతు మరింత నష్టపోతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోతే రైతు పక్షాన నిలబడి ఉద్యమించాల్సినటువంటి ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఏ పార్టీ కూడా రైతు పక్షాన ఉద్యమించకపోవడం మరింత దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సమితి అధ్యక్షుడు రామ్మోహన్, చాగలమర్రి సిద్దయ్య, వంకాయల చిన్న సుబ్బన్న, తప్పెట వెంకటసుబ్బయ్య, పెద్ద సుబ్బన్న, చాగలమర్రి బాబయ్య, ఫక్రుద్దీన్, పెద్ద సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## సుమధుర భాషిని..వాసవి మాతను దర్శించుకున్న శ్రీశైలం చైర్మన్





**రాజంపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

శరన్నవరాత్రి వేడుకలు నాలుగు రోజులకు చేరాయి. గురువారం జగజ్జనని, లోకపావని వివిధ ఆలయాల్లో భక్తులకు వివిధ అలంకారాల్లో దర్శనమిచ్చారు. స్థానిక అమ్మవారి శాలలో శ్రీకృష్ణమూర్తి అలంకారంలో వాసవి మాత భక్తులకు దర్శనం ఇచ్చారు. జై మాతా... వాసవి మాత భక్తులు తల్లికి నీరాజనాలు పలికారు. శరభా... శరభ నినాదాలతో అమ్మవారిని వేదిక పైకి తీసుకొచ్చి ప్రతిష్టించారు. అనంతరం భక్తుల నామస్మరణ మధ్య ఆలయ పురహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు వీర చౌడేశ్వరి ఆలయంలో ధనలక్ష్మి తల్లిగా వీరితోడేశ్వరి మాత భక్తులకు దర్శనం ఇచ్చారు. గురువారం రాత్రి వరలక్ష్మి అలంకారంలో ఉన్న వాసవి మాతను శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు దర్శించుకున్నారు. రమేష్ నాయుడుకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గ్రందే సత్యం ,ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆయనతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ,తోట రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన ఆశ్రమంలో విజయదశమి వేడుకలు

**బద్వేలు , సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె గ్రామంలో వెలసిన శ్రీ సుదర్శన ఆశ్రమంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఆశ్రమంలోని రాజరాజేశ్వరి దేవి అమ్మవారిని కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఆశ్రమానికి చేరుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకట ప్రసాద్ ఆచార్యులు, వెంకటేశ్వరాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## ధనలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు

**దువ్వూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దువ్వూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం నందు దసరా ఉత్సవాలలో భాగంగా 4వ రోజున అమ్మవారు ధనలక్ష్మి దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని ఆర్యవైశ్యులు పాల్గొని పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అలాగే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో

# వైభవంగా తోటోత్సవం



**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో గురు వారం దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ, ప్రసాదు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించడం జరిగిందని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం కమిటీ ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్ వడ్లపూడి నాగభూషణం, తిరివీధి లక్ష్మణరావు, ఓబుల శెట్టి చిన్న సుబ్బరాయుడు, జాయింట్ సెక్రెటరీ చిప్పగిరి ఆంజనేయులు, దేవతి వెంకట సుధాకర్, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పత్తి సాయి పవన్, ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, ఇమ్మడిశెట్టి హరి మనోజ్, సెక్రెటరీ గూడూరు తరుణ్, నవీన్ సముద్రాల, అడ్వైజర్ కొప్పరపు తరుణ్, జాయింట్ సెక్రటరీ మిట్ట సాయి కుమార్, చీదెల్ల జగదీష్, ట్రెజరర్ ఓరుగంటి సాహసమిత్ర, కొప్పరపు గురు అంకిత్, జాయింట్ ట్రెజరర్ సముద్రాల సుబ్బారావు, మిట్టా సతీష్ కుమార్, మరియు పలువురు యువజన కమిటీ సభ్యులు తెలిపారు, రాత్రి జగన్మోహిని అలంకారం (తోటోత్సవం) దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, ప్రత్యేక ఉభయ దాతలుగాయల్లనూరు వెంకటరమణ సతీమణి హేమమాలిని కుమారుడు వెంకటమోహన్ సతీమణి మోనిక వారి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేయడం జరిగింది, దసరా మహోత్సవం పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకునేందుకు విసెస సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు, ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ముని్సపల్ సర్వసభ్య సమావేశం వాయిదా

**మైదుకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**

మైదుకూరు మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి కౌన్సిలర్లు రాకపోవడంతో వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. సమావేశానికి సరిపడా సంఖ్య లేనందున వాయిదా వేసినట్లు తెలిపిన ఈ మధ్యకాలంలో ఎమ్మెల్యే సమక్షంలో అంతర్గత విభేదాలు బయటపడిన విషయం తెలిసిందే కౌన్సిలర్లు కొంతమంది ఎమ్మెల్యేకు దూరమైనట్లు కూడా పలువురు బాహాటంగా చెప్పకపోయినా కార్యక్రమాల్లో పాల్గొనకుండా దూరంగా ఉన్నారు. స్థానిక సమస్యలపై కౌన్సిలర్లు పనులు చేయాలని పదేపదే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వారి నుండి ఎలాంటి భరోసా రాకపోవడంతో పార్టీకి కూడా దూరమైనట్లు కౌన్సిలర్లలో ఉన్నది. బేస్తవారం సర్వసభ్య సమావేశానికి కోరం 12 మంది కౌన్సిలర్లు రావాల్సి ఉన్న టిడిపికి చెందిన ఒకరు వైసీపీకి చెందిన నలుగురితో పాటు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర హాజరు కావడం జరిగింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఐదవ వార్డు కౌన్సిలర్ ఖాదర్ భాషకు చైర్మన్, కౌన్సిలర్లు ఆయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. పట్టణ గ్రామాలలో మున్సిపాలిటీలోని ప్రజా సమస్యలు అభివృద్ధిపై చర్చించాల్సిన కౌన్సిలర్లు హాజరు కాకపోవడం పట్ల ప్రజల్లో చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా మరికొద్ది నెలలోనే రానున్న మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలు ప్రజా సమస్యలు తీర్చి ఓట్లు అడగాల్సిన కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో నాయకులు, మున్సిపాలిటీ ప్రజలు చర్చించుకుంటున్నారు.



## డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్డ్రోన్ కెమెరాలతో తనిఖీలు..

**రాజంపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

రాజంపేటలో జ్వరం ఆకస్మికంగా పోలీసులు డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరాలతో విస్తృత తనిఖీలు చేపట్టారు. రాజంపేట పట్టణంలో పోలీసులు ఒక్కసారిగా భద్రతా తనిఖీలు ప్రారంభించడంతో, రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కాసేపు టెన్షన్ వాతావరణం నెలకొంది. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే పర్యవేక్షణలో ఈ ప్రత్యేక ఆపరేషన్ జరిగింది. ప్రజలు రాకపోకలు సాగిస్తున్న సమయంలోనే డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు ఒక్కో మూలలో తనిఖీలు జరిపాయి. బస్తాలు, లగేజీలు, వాహనాలను శ్రద్ధగా పరిశీలిస్తుండగా, పైభాగంలో డ్రోన్ కెమెరాలు గగనతలంలో గిరగిరా తిరుగుతూ కాపు కాసాయి . ఒక్కసారిగా జరిగిన ఈ తనిఖీలతో ప్రజలు ఆశ్చర్యపోయినా, పోలీసులు భద్రతా చర్యల కోసం చేస్తున్న ఈ కృషి వారిలో నమ్మకాన్ని కలిగించింది. ఈ ఆపరేషన్లో రాజంపేట అర్బన్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది చురుకైన పాత్ర పోషించారు. ప్రజల భద్రత మా ప్రధాన లక్ష్యం, ఎటువంటి పరిస్థితుల్లోనూ నిరక్ష్యం ఉండదని రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే తెలియజేశారు. ప్రజల కోసం పోలీసులు చేస్తున్న ఈ అప్రమత్త తనిఖీలు పట్టణంలో శాంతి భద్రతలపై మరింత విశ్వాసం నింపాయి.



## మానవ హక్కుల సంఘం సభ్యులుగా పవన్, నాగార్జున

**బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన కొలిశెట్టి పవన్కుమార్, యల్లనూరు నాగార్జునలకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు పదవులు ఇచార్చరు. ఇందులో భాగంగా ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా పవన్కుమార్, జిల్లా ప్రెసిడెంట్గా నాగార్జునలను నియమించినట్లు వారు తెలిపారు.

## తూముకుంటలో బ్లీచింగ్ పౌడర్ పిచికారీ

గాలివీడు, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త):



మండలంలోని తూముకుంట గ్రామంలో సర్పంచ్ రవికుమార్‌నాయుడు ఆధ్వర్యంలో వైద్యసిబ్బందితో కలిసి బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలకుండా వీధుల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించడం జరిగిందన్నారు. అనంతరం వైద్య సిబ్బంది ప్రజలకు కొన్ని సూచనలు చేస్తూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా డ్రైనేజీ వ్యవస్థను శుభ్రంగా ఉంచడం, నీటి గుంతలను పూడ్చడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కలుషిత నీరు, ఆహారం వల్ల టైఫాయిడ్, డయోరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయి కాబట్టి నీటిట్యాంకులలో బ్లీచింగ్ చేయడం, ఫాగింగ్ చేయడం ద్వారా దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ జి జయంతి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :



పండిట్ దీన్ దయాల్ జి జయంతి సందర్భంగా గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని బిజెపి ఒకటవ పట్టణం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ జనరల్ సెక్రటరీలు చెన్న మోహన్ కుమార్ ముత్యాల శ్రీశ్రీ, పట్టణ కార్యదర్శి హరికృష్ణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు నలదిమ్మి కుమారి పట్టణ ఉపాధ్యక్షురాలు ప్రసన్న, కోకన్వీనర్ అఖిల యాదవ్ సీనియర్ నాయకులు శివ నాగిరెడ్డి గిరి వెంకటరమణ ఉపాధ్యక్షుడు నూకల వెంకటేశు, శ్రీనివాసుల రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

బద్వేలు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని బాలుర ఉన్నత పాఠశాల నందు గల సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేసిన శ్రమదానం కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లేష్ పాల్గొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిల్వ ఉండకుండా చూసుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన దోమలు, నీటి ద్వారా వచ్చు అంటువ్యాధులైన డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా, నీళ్ల విరోచనాలు టైఫాయిడ్ జ్వరాలు నివారించవచ్చున్నారు. ఆనంతరము, స్థానిక ప్రైవేట్ హాస్పిటల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జై వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య, బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ టి నరసింహారెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ శివరాం రెడ్డి,,కె వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ శ్రీరాములయ్య జనార్ధన వెంకటసుబ్బయ్య, ఏఎన్‌యంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



స్థానిక రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్‌లో గురువారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్ తరుణ్ ఇంద్ర శేఖర్, ప్రిన్సిపల్ తమటం చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ అమర్నాథ్‌రెడ్డి, కళాశాలలో చేరిన నూతన విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ మూడు సంవత్సరాల సుదీర్ఘ విద్యా కాలంలో బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల యొక్క ఆశలను, ఆశయాలను నెరవేర్చే దిశగా అందరూ ముందుండాలని, ఆ విధంగా భవిష్యత్తును రూపకల్పన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సుబ్బరాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏవో రాజు,అధ్యాపకులు, అధ్యాపకేత్ర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు సంపద పై సమావేశం

చిన్నమండెం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



మండలంలోని పడమటికోన, కలిబండ, సి పోలిమేరపల్లి పంచాయతీలలో గురువారం లైవ్‌స్టాక్ పైన మీటింగ్స్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో యస్ హెచ్ జి సభ్యులకు ఎంత మందికి ఆవులు, ఎనుములు, గొర్రెలు, మేకలు కావాలో అడిగి తెలుసుకొని లోను ఇప్పించి అవి అన్నీ కూడా గ్రౌండింగ్ చేయించాలని మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్‌కి డిడి అనిమల్ హస్బండ్రీ కొండయ్య, జేడీ అనిమల్ హస్బండ్రీ గుణ శేఖర్ పిళ్ళై, డీఆర్డీఏ డిపిఎం ఎల్ హెచ్ నాగార్జున. ఏపీఎం రెడ్డమ్మ, సీసీ నాగరాజు, వెంకట లక్ష్మీ, విఓఏలు హాజరయ్యారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో హ్యాకథాన్ 2025

మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



అభినందిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు వలసపల్లె వద్ద ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 ను నిర్వహించారు. కళాశాలలోని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2, 3, 4వ సంవత్సరాల నుంచి సుమారు 200మంది విద్యార్థులు చురకుగా పాల్గొన్నారు. వివిధ రియల్‌టైమ్ సవాళ్ళను పరిష్కరించడానికి వినూత్న ప్రాజెక్టు ఆలోచనలు, సాంకేతికత ఆధారిత పరిష్కారాలతో ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ యువ మనస్సులను భిన్నంగా ఆలోచించడానికి, వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి సహకారంతో పనిచేయడానికి ఒక వేదికగా హ్యాకథాన్‌ల ప్రాముఖ్యలను హైలెట్ చేస్తూ పాల్గొన్న వారిని ప్రేరేపించారు. ఆవిష్కరణ, ప్రయోగశాలలకే పరిమితం కాదని ప్రయోగాలు చేయడానికి, నేర్చుకోవడానికి, స్వీకరించడానికి ఇష్టపడడం నుంచి ఉద్భవించిందని చెప్పారు. మిట్స్ డీమ్డ్‌టుబి యూనివర్సిటి సిఎస్ఈ డేటాసైన్స్ విభాగాధిపతి కుసుమ పలు విషయాలను తెలియజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాముడు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విభాగాదిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

రాజంపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. మొత్తం 120 మంది విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. వారిలో అన్ని ప్రక్రియలు పూర్తి తర్వాత పదిమంది ఎంపికైనట్లు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించిన సంస్థ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఈ. సాయిబాబా రెడ్డి, వైస్ చైర్మన్ సి.ఎల్లారెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత, ప్లేస్మెంట్ నియామక అధికారియు. నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మురుగునీటి కాలువ

మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



మురుగునీటి కాలువ

మదనపల్లె పట్టణం అవెన్యూరోడ్డు, విశాల్‌మాల్ ఎదురుగా అసంపూర్తిగా ఉన్న మురుగునీటి కాలువ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు విన్నవిస్తున్నారు. విశాల్‌మాల్ ఎదురుగా జడ్జి బంగ్లాకు అనుకొని ఉన్న ముగరునీటి కాలువ పనులను మున్సిపల్ అధికారులు పూర్తి చేయకుండా వదిలివేశారు. దీంతో ఎప్పుడైనా వర్షం వచ్చినపుడు నీరు కాలువపై ప్రవహించే అవకాశం ఉంది. కాలువ కనిపించకుండా వర్షపు నీరు వెళ్ళేటప్పుడు ఎవరైనా ఆ దారిలో వెళ్ళు సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, విద్యార్థులు, ద్విచక్రవాహనదారులు ప్రమాదంలో చిక్కుకునే అవకాశం ఉంది. స్థానికులు పలుమార్లు అసంపూర్తిగా ఉన్న కాలువను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకపోయింది. ప్రమాదాలు జరగకముందే పూర్తి చేయాలని కోరుతున్నారు.

## నిమ్మనపల్లెలో స్వచ్ఛతాహి సేవ

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



వైద్యపరీక్షలు చేస్తున్న దృశ్యం

నిమ్మనపల్లె మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతాహీసేవ ఏక్‌దిన్ ఏక్ గంటా సాత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిత్రాలు ఆరోగ్య పరీక్షలు వైద్య సిబ్బందిచే నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండడానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పంచాయితీ కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, మండల పరిషత్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఎన్సీసీ సెలెక్షన్ క్యాంప్ విజయవంతం

( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



అన్నమాచార్య యూనివర్సిటీలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం విశిష్టమైన ఎన్సీసీ సెలెక్షన్ క్యాంప్ గురువారం నిర్వహించబడింది. దేశసేవా భావన, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించడానికి ఈ ఎంపిక శిబిరం గొప్ప వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి 5(ఎ) గర్ల్స్ బెటాలియన్ ఎన్సీసి, తిరుపతి నుండి అధికారులు విచ్చేసి ఎంపిక ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అంజు వాధ్వా, నైబ్ సుబేదార్ యు. వెంకటేష్, గర్ల్ కేడెట్ ఇన్‌స్ట్రక్టర్ బి. అర్చన ప్రత్యక్ష పర్యవేక్షణ వహించారు. క్యాంప్‌లో మొత్తం 218 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, వారిలో 71 మంది ప్రతిభావంతులు ఎంపిక చేయబడ్డారు. ఈ ఎంపిక కార్యక్రమానికి అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి, వైస్ చైర్మన్ సి. యెల్లారెడ్డి, ఏఐటిఎస్ రాజంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఎం. వి. నారాయణ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమాన్ని విజయవంతంగా సమన్వయం చేసినవారు అన్నమాచార్య యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. నాగముని, ఎన్సిసి సి టి ఓ ఎన్. దీప్తి. డీన్స్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్ మరియు అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## తప్పుడు కేసులు తొలగించండి

పీలేరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



1962 సంవత్సరం నుండి రాజకీయంలో ఉన్న ఓ ప్రసిద్ధ కుటుంబం నల్లారి కుటుంబం అని ఎలాంటి కేసులు లేని మాపై జగన్మోహన్ రెడ్డి పుణ్యమా అంటూ అక్రమ కేసులు నమోదు చేశారని, యాక్టివ్ గా ఉన్న తెలుగుదేశం పార్టీని నమ్ముకుని జెండా మోసిన నాయకులు, వందల మంది కార్యకర్తలపై కూడా అసత్య ఆరోపణలతో అక్రమ కేసులు నమోదు చేయడం జరిగిందని, న్యాయవాదుల ద్వారా న్యాయస్థానంలో ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు కోవడంతో సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ రద్దు కోసం ప్రయత్నాలు చేశారని అయినా న్యాయమే గెలిచిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి నాయకులు, కార్యకర్తల కష్టాన్ని గుర్తించి వారిపై ఉన్న కేసులను తొలగించే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై హోంమంత్రి అనిత మాట్లాడుతూ కార్యకర్తలపై చార్జి సీటు వేసినంత మాత్రాన అయ్యేది ఏమీ లేదన సాక్షాధారాలు లేని కేసులు న్యాయస్థానంలో నిలబడవని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కార్యకర్తలపై కేసులు తొలగించి విముక్తి కలిగిస్తామని ఆమె తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ తో సంపూర్ణ పారిశుద్ధం

తంబళ్లపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



స్వచ్ఛ్ ఆంధ్రస్వచ్ఛ దివస్ స్ఫూర్తితో సంపూర్ణ పారిశుద్యం పాటింపులో అందరూ భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో థామస్ రాజా పిలుపునిచ్చారు. గురువారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్యం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె పురవీధుల్లో చెత్త సేకరణ అనంతరం చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పారిశుద్ధం తో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ఈశ్వర్ రెడ్డి,కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్వో వెంకటరమణ, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, పెద్దేరు చైర్మన్ కొటాల శివకుమార్, పద్మావతి, భాస్కర్, మనోహర్, సచివాలయ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## జర్మనీ భాష భవిష్యత్తులో ఉపాధికి భరోసా

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 25 ప్రభాత వార్త :



ఆధునిక ప్రపంచంలో జర్మన్ లాంగ్వేజ్ ప్రాముఖ్యత బాగా పెరుగుతుందని శిక్ష తీసుకున్న వారికి యూరప్ కంట్రీస్లో మెండుగా ఉపాధి అవకాశాలుంటాయని జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్ పేర్కొన్నారు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో జర్మన్ లాంగ్వేజ్ శిక్షణ పొందుతున్న విద్యార్థులను ప్రత్యక్షంగా కలసి ముచ్చటించారు.నర్సింగ్ రంగంలో ముఖ్యంగా జర్మనీ దేశంలో ఉద్యోగ అవకాశాలు విస్తారంగా ఉన్నాయని, అక్కడి ఆసుపత్రులు మరియు హెల్త్ కేర్ సెంటర్లు నైపుణ్యమున్న నర్సింగ్ విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తున్నాయని వివరించారు జర్మన్ లాంగ్వేజ్ సర్టిఫికేషన్ పొందిన విద్యార్థులకు జర్మనీ సహా యూరప్ దేశాలలో మంచి స్థాయిలో ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు మరియు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మిద్ది పైనుంచి పడి మహిళ మృతి

మదనపల్లి క్రైమ్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త.

మిద్దె పైనుంచి పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన గురువారం మదనపల్లిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో నివాసం ఉన్న నాగిరెడ్డి భార్య వెంకటమ్మ (62) ప్రమాదవశాత్తు ఇంట్లో మెట్ల పైనుంచి కింద పడిపోయింది ప్రమాదవశాత్తు ఇంట్లో మెట్ల పైనుంచి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఆమెను జిల్లా ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు చికిత్స కొనసాగిస్తుండగానే మృతి చెందింది.

## ఉపాధిలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యత

తంబళ్లపల్లె సెప్టెంబర్ 25 ప్రభాతవార్త ః



మండలంలో జరిగే ఉపాధి హామీ కరువు పనులలో మొక్కల పెంపకానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీవో అంజనప్ప సూచించారు. గురువారం క్షేత్ర సహాయకుల సమీక్షలో మాట్లాడుతూ రైతుల పొలాల్లో పండ్ల మొక్కల పెంపకం తో పాటు ప్రభుత్వ భూముల్లో సైతం మొక్కలు నాటే కార్యక్రమానికి రైతులు ముందుకు వచ్చేలా క్షేత్ర సహాయకులు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పశుగ్రాసం, సోక్ పిట్, నీటి భద్రత కు చెందిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి గ్రామంలో మొక్కల పెంపకం కార్యక్రమాలు ఊపందుకునేలా ఉపాధి కూలీలలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు సుజాత, పుష్ప కుమారి, బాలగంగాధర్, భూదేవి, మండలంలోని క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## మంచి ఆహారం తీసుకోండి

పెనగలూరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



ప్రజలలో మారుతున్న జీవనశైలి విధానం ద్వారా మంచి ఆహారపు అలవాట్లతో ఊబకాయాన్ని దూరం చేసుకోవచ్చని ఐసిడిఎస్ చిట్వేలు ప్రాజెక్టు సిడిపిఓ ఎస్ నిర్మల జ్యోతి అన్నారు. గురువారం చక్రం పేట అంగన్వాడీ కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మహాసయోత్సవాలలో భాగంగా ఆహారపు అలవాట్లు ఊబకాయం పై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభావవంతమైన భోజనం ఆహారపు అలవాట్లు సమతుల్య భోజనం ప్రతిరోజు వ్యాయామం సరి అయిన నిద్ర ఉప్పు కారం తీపి సమపాళ్లలో తీసుకోవడం మానసిక సానుకూలత తదితర విషయాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వసుంధర అమ్మ సురేఖ రాణి విజయ కుమారి పోషకాహార విలువల గురించి అవగాహన కల్పించారు.

## రేపటి నుంచి ధ్యాన దసరా ఉత్సవాలు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

పోట్లదుర్తి సమీపం బిస్మిల్లాబాద్లోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి పిరమిడ్యాన మహాక్షేత్రంలో శనివారం నుంచి సోమవారం వరకు ధ్యాన దసరా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ధ్యానకేంద్రం అధ్యక్షురాలు కె.ప్రత్యూష, కోశాధికారి రవ్వా అనిల్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్లో ఉత్సవాలుకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ వేడుకల్లో రోజు సామూహిక సంగీత వ్యాసం ఆధ్యాత్మిక ప్రవచనాలు. సాంస్కృతిక కార్యక్రమాలు, బ్రహ్మర్షి పత్రీజీ సందేశాలు, విశిష్ట అతిథుల పరిచయం, సీనియర్ పిరమిడ్ మాస్టర్ల సందేశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పత్రీజీ కుమార్తె పరిణితి. అల్లుడు. శ్రీనివాసరెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటాడన్నారు. కార్యక్రమంలో ప్రజలు కులమతాలకు ఉచితంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ మజయలక్ష్మి, సుజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 26 వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 26వ వార్డులో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకు వార్డు ఇంచార్జ్ ఫలాలు రమేష్ డీలర్ కాచన శ్రీనివాసులు రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ పారదర్శకంగా అందరికీ అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తలారి అభిలాష్ షేక్‌ఆఫ్తాబ్, ఆనందకుమార్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## మధ్యంతర భృతి ప్రకటించాలి

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 25 ప్రభాత వార్త :



ఉద్యోగులు పండుగలను మరిచిపోయి ఆరేళ్ల అవుతుంది, ఈ ప్రభుత్వం వచ్చాక మనస్పూర్తిగా పండుగ చేసుకుందాం అని భారీ ఎత్తున ఓట్లు వేసి గెలిపిస్తే ఒక ద్రవ్య భత్యం కానీ, మధ్యంతర భృతిని కానీ ఇవ్వలేదు, పిఆర్సి నీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వు ఇవ్వలేదని కనీసం గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు కూడా పూర్తిగా చెల్లించకపోవడం బాధాకరమని, ఎన్నో నెలలుగా ప్రభుత్వాన్ని పీఆర్సీ నీ ప్రకటన చేయాలని, పెండింగ్ డిఏలను చెల్లించాలని, మధ్యంతర భృతిని ప్రకటించి 2023 జూలై ఒకటినుండి చెల్లించాలని,సిపిఎస్ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న ముప్పై వేల కోట్ల డీఏ బకాయిలను చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్సార్ వెంకట జనార్ధన రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బోగా గంగాధర్ మాట్లాడుతూ డీఈవో పూల్ లో వున్న మిగులు పండితులకు వెంటనే పదోన్నతులు చేపట్టి వారికి న్యాయం చేయాలని, దీనికి ప్రభుత్వానికి పెద్ద మనసు వుంటే చాలని తెలిపారు,2003 డిఎస్సీ ఫోరం కన్వీనర్లు రిజ్వాన్ అలీ, బాల జోజప్ప, పుల్లయ్య మాట్లాడుతూ మెమో 57 ను వెంటనే అమలు చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు రమణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు రెండు 2018 సంవత్సరం నుండి కోల్పోయిన బకాయిలను లెక్కిస్తే ఒక ఉద్యో గికి కనీసం 3లక్షల నుండి 4 లక్షల వరకు ఉంటుందని వీటిని ఎలా పొందాలో ఉద్యోగులకు దిక్కుతోచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు మండల సిపిఎస్ అధ్యక్షుడు నాగ చంద్రుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక ప్రొద్దుటూరు బాధ్యులు జహీర్ అబ్బాస్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు కోల్పోతున్న ఆర్థిక అంశాలను రాబట్టుకునే దానికి పెద్ద ఉద్యమం లేవనెత్తాలని కోరారు.కార్యక్రమంలో చింతం రెడ్డి మాధవరెడ్డి, సుబ్బారెడ్డి, మూలే బ్రహ్మానందరెడ్డి, నాగరాజు, రాజేంద్ర పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం

పెద్దమండెం సెప్టెంబర్ 25 ప్రభాత వార్త

పౌష్టిక ఆహారం తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ నవ్య బేగం అన్నారు గురువారం మండలంలోని సి గొల్లపల్లి పంచాయతీలో అంగన్వాడి సెంటర్ కార్యాలయం నందు పోషణ మాసోత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం పోషకాలు అధికంగా ఉన్న కూరగాయలు పండ్లు ఆకుకూరలు గుడ్లు క్రమం తప్పకుండా ప్రతిరోజు తీసుకోవాలన్నారు మహిళలకు బాలింతలు పిల్లలు ప్రతిరోజు పాలు గ్రుడ్డు పోషకాలు గల ఆకుకూరలు పండ్లు విరివిగా తీసుకోవాలని సలహాలు సూచనలు చేశారు ప్రతి ఒక్కరూ సేంద్రియ ఎరువులతో పండిన పంటలను వినియోగించుకోవాలని కోరారు కృత్రిమ ఎరువుల ద్వారా ఆరోగ్యాలు శనిస్తాయని పలు రోగాలకు కారణమవుతాయని అన్నారు కావున ప్రతి ఒక్కరూ ఆకుకూరలు పాలు కోడిగుడ్డు పండ్లు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలు గ్రామంలోని మహిళలు బాలింతలు పాల్గొన్నారు.



## శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

పులివెందుల,సెప్టెంబరు 25, ప్రభాత వార్త:



శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు పులివెందులలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి మరియు భాజపా రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భామ ప్రకాష్ మాట్లాడుతూ జన సంఘ అధ్యక్షుడిగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనతా పార్టీ కి బీజం వేసిన వారిలో ఆద్యులు ఆయన ప్రవచించిన ఏకాత్మత మానవవాదం భారతీయ జనతా పార్టీ హైందవరాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా పేర్కొనబడినదనీ ఆ విధంగా ప్రతి మానవుడి శరీరం మనసు ,తెలివితేటలు ఆత్మ యొక్క ఏకకాల సమగ్ర కార్యక్రమాన్ని సూచించే సమగ్ర మానవతా వాదం ఏకాత్మత మానవవాదం అని ఆయన రూపొందించారన్నారు. అనంతరం పులివెందుల మండల అధ్యక్షుడు వై. నవీన్ మాట్లాడుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టడం ద్వారా సమాజంలో సంక్షేమ పథకాల ఫలాలు దారిద్ర రేఖకు దిగువన ఉన్న బడుగు బలహీన పీడిత శ్రామిక వర్గాలకు అందినప్పుడే ప్రభుత్వం ప్రజల యొక్క మన్ననలు పొందగలుగు తుందని, ఆనాడే తెలియ జేసినటువంటి దార్శనికుడు శ్రీ శామ ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ విజయ లక్ష్మి, తరుణ్ , మస్తాన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ దిన్ ఏక్ గంట ఎక్ సాత్ కార్యక్రమం

పీలేరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



జిల్లా పంచాయతీ అధికారి ఎంపీడీవో పీలేరు వారు మరియు డిప్యూటీ ఎంపీడీవో , గ్రామపంచాయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా పీలేరు గ్రామపంచాయతీలో పాల్గొన్నారు. అనంతరం గార్బేజ్ కీప్ స్లీపింగ్ చేయడం జరిగింది, అలాగే కడప రోడ్డు నందు ర్యాలీ నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ మరియు డిప్యూటీ ఎంపీడీవో పీలేరు ముదుపుల వేముల ఎస్ డబ్ల్యూ పిసి షెడ్యూల్ సుదర్శన్ చేయడం జరిగింది. ఇందులో పంచాయతీ కార్యదర్శి వారికి ప్రతిరోజు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ చేయాలని అలాగే సిగ్రిగేషన్ చేయాలని మరియు ఎరువులను తయారు చేయాలని సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ గారు పీలేరు ఎంపీడీవో రాజేశ్వరి డిప్యూటీ ఎంపీడీవో సానిటరీ ఇన్స్పెక్టర్ సచివాలయ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే నరకపుదారిలా ఉంది..

సుండుపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :



రాయచోటి నుండి రాయవరం వరకు ఉన్న డబల్ రోడ్డును కూటమి ప్రభుత్వం శీఘ్రగతిన పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా టి సుండుపల్లి మండలంలో ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సుండుపల్లె నుండి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే నరకపు దారిలా ఉందని, ప్రజలు దయనీయమైన స్థితిని ఎదుర్కొంటున్నారని, గత వైకాపా ప్రభుత్వం ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండు ప్రజలకు నడ్డి విరుస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా పుంజుకుంటుందని, ప్రజలందరికీ న్యాయం చేకూరాలంటే దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పరిపాలన ఎంతైనా అవసరమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అల్లా బకాష్, సుండుపల్లె మండల అధ్యక్షుడు షేక్ సల్మాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండికోటలో సినిమా తీయడం కడప జిల్లాకు గర్వకారణం

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పట్టణం ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులో సినీ హబ్ థియేటర్ నందు యజమాని బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి. స్టేట్ వక్ఫ్ బోర్డు మెంబర్ జాకీర్ అహ్మద్ చేతులమీదుగా నూతన సినిమా డైమండ్ డెకాయిట్ పోస్టర్ విడుదలచేశారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా వాసిగా ఉండి కడప జిల్లాలో 50 పైగా లొకేషన్లలో సినిమా తీయడం మంచి శుభ పరిణామని, మీలాంటి యువత ముందుకు వచ్చి సినిమా రంగానికి రాయలసీమలోనే సినిమా షూటింగ్ చేయడం మన ఆంధ్రప్రదేశ్ లో కూడా సినిమా రంగాం అభివృద్ధి చెందడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ హీరో పార్థు గోపాల్ చిన్న చిన్న క్యారెక్టర్లతో ఈరోజు హీరోగా నటించడం గొప్పవిషయమన్నారు. సినీ హీరో పార్థు గోపాల్,దర్శకులు సూర్య జి మాట్లాడుతూ రెండు సంవత్సరాల శ్రమ ఫలితంగా ఈ దినం కడప జిల్లా వాసిగా సినిమా తీయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అయూబ్ ఖాన్,గంగా ప్రసాద్, ఓబులేసు,నారాయణ,ఫరాన్ పాల్గొన్నారు.

## ఎస్సీ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం

పీలేరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న తహసిల్దార్ శివకుమార్

ఎస్సీ గ్రామాల అభివృద్ధికి కృషిచేసి అన్ని మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామని పీలేరు తహసిల్దార్ శివకుమార్ అన్నారు గురువారం పీలేరు మండలం వేపుల బైలు పంచాయితీ బండమీద దళితవాడలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి తరతరాలుగా సరైన రహదారి, స్మశాన వాటిక, డ్రైనేజీ లేదని ,గ్రామానికి చేరుకోవాలంటే బడబల్లవంక దాటాల్సి వస్తుందని ఇక్కడ వంతెన ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించారు. గ్రామంలో అన్ని సమస్యలేనని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. సమస్యలన్నీ విన్న తహసిల్దార్ సమస్యల నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి అధికారులు పాల్గొన్నారు.

## పీలేరుకు రెవెన్యూ డివిజన్, మదనపల్లికి జిల్లా హోదా కల్పించాలి

పీలేరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



సంఘీభావం తెలుపుతున్న రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు

పీలేరుకు రెవెన్యూ డివిజన్, మదనపల్లికి జిల్లా హోదా కల్పిస్తూ ప్రకటన చేయాలని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పీలేరు పట్టణ శివారులోని మూన్ లైట్ హోటల్ లో ఎం.ఎస్.పి సీనియర్ నాయకులు ఎన్. సుధాకర్ బాబు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా టీడీపీ నేత కోటపల్లి బాబు రెడ్డి, పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి, బిజెపి నేతలు సుదర్శన్ రెడ్డి, రామాంజులు, జనసేన నేత కలప రవి, వైయస్సార్సిపి నాయకులు సుంకర చక్రధర్, కాంగ్రెస్ నాయకులు అమృత తేజ, శ్రీకాంత్, సిపిఐ నేత టి.ఎల్. వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు ప్రజలు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఎంతో దూరం వెళ్లాల్సి వస్తోందన్నారు. పీలేరు, వాల్మీకిపురం, కేవీ పల్లి, గుర్రంకొండ తదితర మండలాలను కలుపుకుని పీలేరు లో ప్రత్యేక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళి పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం కృషి చేస్తామని నాయకులు చెప్పారు. పీలేరు, గుర్రంకొండ, కలికిరి, వాల్మీకిపురం, కేవీపల్లి, ఎర్రవారిపలెం, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

### మంచూరు సూర్యనారాయణ రెడ్డికి ఘన స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ సభ్యులు




**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
దసరా శరన్నవరాత్ర మహోత్సవం సందర్భంగా గురువారం ఉదయం కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ ్నమచురు సూర్యనారాయణ రెడ్డి, కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తో పాటు పలువురు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు,గౌరవ అధ్యక్షులు కనుమరులపూటి ప్రసాద్, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజా, యువజన సంఘం అధ్యక్షులు భూపాలం రాఘవేంద్ర, పైడిమర్రి సుబ్రహ్మణ్యం, తో పాటు పలువురు కమిటీ సభ్యులు వారికి సాధర్వంగా ఆహ్వానం పలికి వాసవి మాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శాలువతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో చెంచు రెడ్డి, ప్రసాద్ పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు, అనంతరం కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు. పొద్దుటూరుకు దీటుగా బద్వేల్ పట్టణంలో దసరా ఉత్సవాలు నిర్వహించడం వలన కమిటీ సభ్యులకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఒకప్పుడు పట్టణంలోనె దసరా ఉత్సవాలు జరిపే వారాణి ప్రస్తుతం ప్రతి మండల స్థాయిలో కూడా కొన్నిచోట్ల దసరా ఉత్సవాలను అందరూ కలిసిమెలిసి జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు.

## పార్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన వాసవిమాత



**బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
దసరా ఉత్సవాలలో భాగంగా గురువారం బద్వేలు పట్టణంలోని అమ్మవారిశాలలోని అమ్మవారు పార్వతిదేవిగా అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిశాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు,గౌరవ అధ్యక్షులు కనమర్లపూటి ప్రసాద్, సెక్రటరీ కొలిశెట్టి ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాళం నాగరాజరావు, వైస్ ప్రెసిడెంట్ మాలేపాటి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలు సగళా గోవిందస్వామి, చిన్ని నరసింహా ప్రసాద్, దిండుకుర్తి సుబ్బరాయుడు, బెస్తమళ్ల సునీల్‌కుమార్, సగళా రాధక్రిష్ణమూర్తి, గుబ్బా వెంకటేశ్వర్లు, కొప్పరపు శ్రీనివాసలు, కొలపర్తి వెంకటసుబ్బారావు, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు జూటూరు నాగరాజ, యాదాళ్ల క్రిష్ణమూర్తి, చలపాటి రవికుమార్, చాటకొండు సత్యనారాయణ ప్రసాద్, దర్శి సుబ్బరాజులతో పాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకం వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే రాత్రి శ్రీ పార్వతిదేవిగా అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా పేరూరు వెంకట సుబ్బారావు, సతీమణి సరస్వతమ్మ, కుమారులు, పి.వి.యస్. రామగుప్తా, సతీమణి రమాదేవి కుమారుడు భువన చంద్ర గుప్తా, కుమార్తె మధుళిక, అలాగే పేరూరు సత్యనారాయణ కుమారుడు వినయ్‌కుమార్ సతీమణి నాగజ్యోతి, కుమారుడు వెంకటసాయి చార్విక్ కుటుంబ సభ్యులను ప్రత్యేక బ్యాండు మేళతాళాలతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలు అందించారు. పలువురు భక్తులు తెల్లవారుజామునుంచే భక్తి శ్రద్దలతో 108 అమ్మవారి ప్రదక్షిణలు చేసి వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులకు ఆలయ కమిటి వారు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, తులసి వరలక్ష్మి, బచ్చు పార్వతమ్మ, చలపాటి క్రిష్ణకుమారి, ఉరిమి పద్మావతి, గంగిశెట్టి ధనలక్ష్మి, కొండపల్లి లక్ష్మికాంతమ్మ, నవ్యశ్రీ , సుగుణ కమిటి సభ్యులు పాల్గొన్నారు.




## మహాలక్ష్మిదేవి ఆలయంలో గజలక్ష్మిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు




**బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
దసరా ఉత్సవాలలో భాగంగా విద్యాలక్ష్మీదేవి ఆలయంలో బుధవారం అమ్మవారు గజలక్ష్మీదేవిగా అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయకమిటి అధ్యక్షులు పివిఎస్. ప్రసాద్, సెక్రటీరి కొలిశెట్టి రమేష్, ట్రెజరర్ చీదళ్ల వెంకటసుబ్బయ్యలతో పాటు పలువురు కమిటి సభ్యులు ఆధ్వర్యంలో మహాలక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం గజలక్ష్మీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. పగలు ఉభయదాతలుగా మాలేపాటి వెంకటేశ్వరరావు సతీమణి శ్యామలాదేవి, అలాగే రాత్రిఉభయదాతలుగా జూటూరు నాగరాజ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటిసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పత్తి శ్రీనివాసులు, తుమ్మలపెంట సుధాకర్, జూటూరు రవి, మాలేపాటి వెంకటసుబ్బయ్య(బీమా), కొలిశెట్టి శివప్రసాద్, మాలేపాటి సురేష్‌బాబు,సురేష్, వల్లం కొండు నాగరాజు తోపాటు పత్తి రమాదేవి, అనురాదా, కొలపర్తి హేమంత్ కుమార్, వెంకటసుమంత్, సుంకు నాగేంద్రకుమార్, పుల్లయ్య, లోకేష్, గ్రంధి సుమన్, తోపాటు పలువురు పాల్గొన్నారు. ప్రత్యేక ఉభయదాతలుగా పబ్బతిసత్యనారాయణ, సతీమణి హైమావతి, దర్శి సుబ్బరాజ, సతీమణి రజని, పత్తి రాఘవేంద్రరావు సతీమణి విజయలక్ష్మి, చిన్ని శ్రీనివాసులు, సతీమణి సుజాత, వడ్లపూడి నాగభూషణం, సతీమణి విజయలక్ష్మి, మదళ్లపల్లె రవికుమార్, చక్కా సుమన్, వడియాల వెంకటసుబ్బయ్య తోపాటు పలువురు ఉభయదాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి నాగరాజు, సతీష్, సుంకుశివ, తులసి సుమంత్, పబ్బతి సత్యం, మాజీమార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో శ్రీ వామనవతారం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు




**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
బద్వేల్ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా గురువారం ఆలయ ప్రధాన అర్చకులు తంగి పవన్ కుమార్ శర్మ, లక్ష్మీనారాయణ శాస్త్రీయ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్రనామ అర్చనతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు, అలాగే రాత్రి శ్రీ వామనవతారం అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు, ప్రత్యేక ఉభయ దాతలుగా రాచపూడి సాయికృష్ణ సతీమణి సృజన కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్ధన్ రావు, సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు తులసి సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులు నూకల రెడ్డయ్య, జాయింట్ సెక్రటరీలు వల్లం కొండు సత్యనారాయణ, విశ్వనాథుల శ్రీరాములు, ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్, జాయింట్ ట్రెజరర్ తులసి శివతేజ, కొలిశెట్టి శివప్రసాదరావు, చాటకుండు వెంకట సుబ్బారావు, తోటంశెట్టి సతీష్ యలకంటి సుబ్బరాయుడు, బ్రహ్మదండ వెంకటసుబ్బయ్య, సముద్రాల లక్ష్మీనరసింహారావు, తులసి సుబ్బారావు, చిన్ని నవీన్ కుమార్, సాదు కృష్ణ, జూటూరు సురేష్ బాబు, సగల నాగరాజ తో పాటు పలువురు కమిటీ సభ్యులు ఉభయదారులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు, అలాగే రాత్రి ఉభయ దాతలుగా తుమ్మలపెంట హరినారాయణ సగల సుబ్బరాయుడు, తులసి వెంకట శివ నారాయణ సతీమణి ఇందుమతి, యల్లనూరు వెంకటరమణ, జూటూరు సుదర్శన్, తోపాటు పలువురు ఉబయదారులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, దసరా సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు విషెస్ సంఖ్యల తరలివచ్చి స్వామివారికి కాయ, కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న పలువురు భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు.

## గాయత్రి దేవి ..మోహిని దేవి అవతారంలో...

**పులివెందుల సెప్టెంబరు 25, ప్రభాత వార్త:**
దసరా పర్వదిన సందర్భంగా నాలుగవ రోజు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు నిజ దర్శనమిచ్చారు. పులివెందుల పట్టణంలోని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు అమ్మవారు గాయత్రి దేవి అవతారంలోను , అంకాలమ్మ దేవస్థానం నందు అమ్మవారు మోహిని దేవి అవతారంలోనూ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు స్వామి వారు రామావతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పురోహితులు ఆయా దేవస్థానం నందు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించు కోవడానికి తరలి రావడంతో దేవస్థానాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారి శాల దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కే. శ్రీనివాసులు ,వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, మహిళా మండలి మరియు వనిత క్లబ్ అధ్యక్షురాలు మేడ సుబ్బరత్నాలు తదితర ఆర్యవైశ్య సంఘం సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.





## కాత్యాయనిగా శ్రీ భద్రకాళి,గజలక్ష్మి దేవిగా శ్రీ వాసవి మాత



**చిట్వేలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**
శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు గురువారం శ్రీ కాత్యాయనిదేవిగా శ్రీ భద్రకాళి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహర్షి కాత్యాయనుడి తపస్సుతో పుత్రికగా జన్మించిన అమ్మవారు, కాత్యాయని దేవిగా రాక్షసులను సంహరించి లోక కళ్యాణాన్ని చేకూర్చిందని, అట్టి రూపాన్ని ఆరాధించడం వల్ల రోగాలు, భయాలు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని అర్చకులు మృత్యుంజయ తెలిపారు. ప్రొద్దుటూరుకి చెందిన జింకా సంజీవ్, ధర్మపత్ని టీచర్ వెంకటలక్ష్మి కుటుంబం అమ్మవారి అలంకరణకు సహకారం అందించారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో భక్తులను కటాక్షించారు. పద్మాసన భంగిమలో కూర్చుని, నాలుగు చేతులతో, కమలాలను పట్టుకొని, అభయముద్ర, వరదముద్రలతో ఉంటారు. ఆమెకు ఇరువైపులా ఏనుగులు తొండాలతో ఆమెపై నీటిని పోస్తూ సంప్రోక్షణ చేస్తున్నట్లుగా ఉంటాయి. గజలక్ష్మి ్మ శ్రేయస్సు, అదృష్టం, సంపదలకు ప్రతీకని ఆమె రూపాన్ని స్మరించడం వల్ల అష్ట ఐశ్వర్యాలు చేకూరుతాయని అర్చకులు మహాదేవ శర్మ తెలిపారు. కాగా శ్రీ శ్యామలాంబ అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు అభయమిచ్చారు. అన్నిచోట్ల సాయంత్రం నిర్వహించిన కుంకుమార్చనలో పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు. భక్తాదులందరికీ ఆలయ పెద్దలు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.

## అన్నపూర్ణదేవి అలంకారములో అనగా దేవి అమ్మవారు

**బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 25ప్రభాతవార్త.**



బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో వెలసి ఉన్న శ్రీ దత్తాత్రేయ దేవస్థానము నందు దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ అనగా దేవి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలోభక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ నిర్వాహకులు ఉద్దిబోయినసరసమ్మ యానాది రెడ్డి ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా 22వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.. దేవి నవరాత్రుల సందర్భంగా నాల్గవ రోజుఅనగా దేవి అమ్మవారిని ప్రత్యేక ముగా గాయత్రీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకతలుగా చంద్రశేఖర్ రెడ్డి ధర్మపత్ని లక్ష్మీదేవి. విజయ భాస్కర్ రెడ్డి ధర్మపత్ని శ్రీదేవి వారి ఆధ్వర్యంలో పురోహితులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 30 దాతలకు ఆలయ కమిటీ నిర్వాహకులు సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారినిదర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వహ కులుప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వేద పండితులతో ఆశీర్వచనాలు అందజేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయం సంధ్యవేళ ఇంద్రధనస్సు కనువిందు



**రామసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**
రామసముద్రంమండల లోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డి పల్లె గ్రామం నుండి గురువారం సాయంత్రం మబ్బులు కమ్మిన ఆకాశంలో ఇంద్రధనస్సు కనువిందు చేసింది. కొద్ది రోజులుగా ఓవైపు భానుడు సెగలు పుట్టిస్తుండగా.. మరోవైపు వరుణదేవుడు తేలిక పాటి వర్షాన్ని కురిపిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురు వారం ఆకాశంలో రంగురంగుల ఇంద్రధనస్సు దర్శనమిచ్చింది. ఈ చిత్రం చూపరులను కట్టిపడేసింది.

## కాత్యాయని దేవి ఆలంకరణలో...



**పీలేరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు అర్ధనారీశ్వరీ. అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే గుఉవారం స్థానిక మోడల్ కాలనీలోని యల్లమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి కాత్యాయనీదేవి అలంకరణ. పూజలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆదరణలోని శ్రీ శ్రీరౌద్రాల అంకాలమ్మ అమ్మవారికి అభిషేకం నిర్వహించి కాత్యాయనీదేవి అలంకరణ చేశారు. విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో...,



**మైదుకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
మైదుకూరు అమ్మవారిశాలలో శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.నాల్గవ రోజు బేస్తవారం తెల్లవారుజాము నుండి సుప్రభాత సేవ, మూలవిరాట్ కు పంచామృతాభిషేకం, అనంతరం ధన్వంతరి హోమము, సుదర్శన హోమము, వాసవి మాత మూల మంత్ర హోమము, చండీ హోమము, ప్రత్యేక పూజలు జరిపించారు. దేవి నవరాత్రుల్లో భాగంగా సాయంత్రం వేళ భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య పాలకవర్గం అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్, బాల వీరయ్య, నాగరాజు, పబ్బతి గోపాల్, వెంకటసుబ్బయ్య, కోట అశోక్ కుమార్ మరియు ఆర్యవైశ్యులు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు శ్రీ రత్నాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం



శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం



ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవి అలంకారం



అమ్మవారి శాలలో అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు

## కామితార్థప్రదాయని అన్నపూర్ణాదేవి



**రామాపురం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రి పర్వదినం సందర్భంగా హసనాపురం శివాలయంలో గురువారం అమ్మవారు కామితార్థ ప్రదాయిని అన్నపూర్ణాదేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చింది.భక్తులు పెద్ద యెత్తున హాజరయ్యారు.అర్చకులు అమ్మవారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి ప్రసాదాలు పంచిపెట్టారు.516 రూపాయలు సమర్పించినట్లయితే భక్తుల గోత్ర నామాలతో అభిషేకం,అర్చన గావించబడునని నిర్వాహకులు తెలియజేశారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో దసరా వేడుకలు



**బద్వేలు అర్బన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలిసిన శ్రీ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగోవ రోజు శ్రీ కాత్యాయని దేవి మాతగా దుర్గమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు పలువురు భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేశారు

## శ్రీ అన్నపూర్ణదేవి అలంకరణలో శ్రీ వాసవిదేవి



**మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
దసరా బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గురువారం ఉదయం 6గంటలకు సుప్రభాతం కార్యక్రమాన్ని నిర్వహించారు. 7 గంటలకు అభిషేకం, 8గంటలకు మహామంగళి హారతి, 9.30గంటలకు తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం 5.30గంటలకు సారె కార్యక్రమం, 7గంటలకు అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులుగా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పి.ఓంప్రకాష్, ప్రధాన కార్యదర్శి దేవతాసతీష్, కోశాధికారి గిరిధర్, పలువురు ఆర్యవైశ్యంసంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో వైభవంగా జరుగుతున్నాయి.

## నరసింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి పూజలు



చందన అలంకరణలో స్వామివారు

**మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్ లో వెలసియున్న శ్రీ అభయలక్ష్మినరసింహా స్వామి ఆలయంలో గురువారం దసరా శరన్న వరాత్రి నాల్గువరోజు స్వాతి నక్షత్రం సందర్భంగా విశేషంగా పూజలు చేశారు. స్వస్థిశ్రీ విశ్వావసునామ సంవత్సర అశ్వియుజ శుద్ద చవితి గురువారం దసరా ఉత్సవాలు సందర్భంగా అమ్మవారికి విశేష చందన అలంకరణ చేశారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రమేష్‌స్వామి, ఆలయ చైర్మెన్ దయ్యాల మల్‌రెడ్డిల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

## శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో...



**ఒంటిమిట్ట సెప్టెంబర్ 25( ప్రభాతవార్త)**
శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవరోజు గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్లో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి అమ్మవారిశాల అర్చకులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. విశేషంగా పుర ప్రజలు, ఆర్యవైశ్యులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారి పూజా కైంకర్యాల్లో పాల్గొని తిలకించడం జరిగింది. సాయంకాలము శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో ఆలయానికి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాలు కల్పించింది. ఉభయ దారుల ఆధ్వర్యంలో వాసవి మాతకు సహస్రనామ అష్టోత్తర శతనామావళి కుంకుమార్చన , నివేదన, దశ హారతులు, మంగళ హారతి, మంత్రపుష్పము తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఆలయమంతా అమ్మవారి కీర్తనలతో మార్మోగింది .

## కాత్యాయనీ దేవి అలంకారంలో ఇరుగులమ్మ తల్లి



**గాలివీడు, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త):**
శరన్నవరాత్రుల నాల్గో రోజైన గురువారం కాత్యాయనీ దేవిగా ఇరుగులమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. గోపనపల్లి గ్రామం పూజారివాండ్లపల్లెలో వేదపండితులు నాగఫణికిశోర్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముక్కోటి దేవతలు, త్రిమూర్తులు ప్రసాదించిన శక్తితో లోకకంటకులైన రాక్షసులను కాత్యాయనీదేవి అంతం చేసి లోక కల్యాణానికి దోహదం చేసిందన్నారు. ఆమె భక్తుల పాలిట కల్పవల్లి, ఆ తల్లిని ఆరాధించడం వల్ల చతుర్విధ పురుషార్థాలు సిద్దిస్తాయని, రోగాలు, శోకాలు, భయాలు నశిస్తాయని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయన్నారు.




రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొందిన పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
కడప జిల్లా: బద్వేలు రూరల్, పోరుమామిళ్ల, కొండాపురం, లింగాల, సికెదిన్నె, అట్లూరు
అన్నమయ్య జిల్లా: బి.కొత్తకోట, వీరబల్లి, పిటిఎం, కలకడ, వాయల్పాడు, రైల్వేకోడూరు, పుల్లంపేట, నందలూరు
ఇంటర్వ్యూ తేదీ : 27.09.2025
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086